ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నాగరికతా ప్రయాణం శతాబ్దాల సాంస్కృతిక మార్పిడులు, జ్ఞాన ప్రసారం ద్వారానే రూపుదిద్దుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

2. కేంద్ర మంత్రివర్గం జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఆమోదం తెలిపింది.

3. గత నాలుగేళ్లలో భారత్ 38 అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

4. నిన్న సౌదీ అరేబియాలో జరిగిన వరుస దాడులను భారత్ ఖండిస్తూ... సంఘీభావం తెలిపింది.

-------------------------------

**REV PM- SHEKHAWAT - CONFERENCE**

దేశ నాగరికతా ప్రయాణం శతాబ్దాల సాంస్కృతిక మార్పిడులు, జ్ఞాన ప్రసారం ద్వారానే రూపుదిద్దుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ రోజు ప్రారంభమైన **ప్రపంచవ్యాప్తంగా భారత్ సాంస్కృతిక అనుబంధాలు** అనే అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి పంపిన సందేశాన్ని సంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ చదివి వినిపించారు.. నళందా వంటి ప్రాచీన విద్యాకేంద్రాలు భారతదేశానికి, ఇతర ఆసియా దేశాలకు మధ్య జ్ఞాన మార్పిడికి ఎంతగానో తోడ్పడిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భౌమ, సముద్ర మార్గాల ద్వారా మన రుషులు విద్వాంసులు,

వర్తకులు, యాత్రికులు భారతీయ ఆలోచనలను ప్రపంచ నలుమూలలకూ తీసుకెళ్లారని ప్రధాన మంత్రి  తెలిపారు. కాగా నాగరికత ప్రభావం కేవలం ఆ దేశ భౌగోళిక సరిహద్దులకే పరిమితం కాదని.. కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆలోచనలు, జ్ఞానం, కళల మార్పిడి ద్వారానే నాగరికతలు సరిహద్దులను దాటి విస్తరించాయని మంత్రి  పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**PM-LADAKH PROJECTS**

లడఖ్ ప్రాంతంలో సుమారు మూడు వేల మూడు వందల యాభై కోట్ల రూపాయల విలువైన ఐదు ముఖ్య  అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ రవాణా అనుసంధానాన్ని పెంచడం, విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం , నీటి భద్రతను పటిష్టం చేయడం లక్ష్యంగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి  ప్రసంగిస్తారు. లేహ్‌లోని కుశోక్ బకులా రింపోచే విమానాశ్రయంలో 640 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 23,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ ఆధునిక టెర్మినల్, ఏటా 35 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (BRO) నిర్మించిన 298 కిలోమీటర్ల పొడవైన 'నిమ్ము-పదుమ్-దార్చా' రోడ్డును కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. వీటితో పాటు, 9 మెగావాట్ల సామర్థ్యం గల హను చిన్న నీటి విద్యుత్ ప్రాజెక్టును, 66 కేవీ డబుల్ సర్క్యూట్ దా-హను-ఖాల్సీ విద్యుత్ సరఫరా లైన్‌ను కూడా మోదీ ప్రారంభిస్తారు.

**NSD**

------------------------------

**CABINET- SOCIAL ASSISTANCE**

కేంద్ర మంత్రివర్గం ఈరోజు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాన్ని 2026-27 నుండి 2030-31 వరకు ఐదు సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... ఈ సామాజిక భద్రతా వలయం కోసం 53 వేల 428 కోట్ల రూపాయల వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. దివ్యాంగుల పెన్షన్ పథకం కింద సహాయ మొత్తాన్ని ఇకపై 79 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నవారికి **375 రూపాయలు,** 80 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి **625 రూపాయలు** అందించనున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి సామాజిక సహాయ యోజన కింద, దివ్యాంగులకు సంబంధించిన బెంచ్‌మార్క్ అంగవైకల్య ప్రమాణాన్ని ప్రస్తుతమున్న 80 శాతం నుండి **40 శాతానికి** మారుస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. దీని ద్వారా 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి మొత్తం **మూడు కోట్ల ఇరవై లక్షల మంది** లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు.

**Byte- Ashwini Vaishnaw**

రైల్వే ఉద్యోగుల పనితీరును గుర్తించి, వారికి 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్ PLB చెల్లించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బోనస్ చెల్లింపు కోసం కేబినెట్ రెండు వేల తొమ్మిది కోట్ల రూపాయలకు పైగా నిధులను ఆమోదించింది. అర్హులైన రైల్వే ఉద్యోగులకు ప్రతిఏటా పండుగల కంటే ముందే PLB చెల్లింపులు జరుపుతామని చెప్పారు.

**Byte- Ashwini Vaishnaw**

**NSD**

-----------------------------

**DELHI GOVT - RESOLUTION**

ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని అభినందిస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా మీడియాతో మాట్లాడుతూ.... దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ప్రగతిని సాధించడానికి, రాష్ట్రాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రధాని మోదీ నిరంతరం

శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ ఢిల్లీకి ప్రాధాన్యతనిస్తూ, నగర అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారని ముఖ్యమంత్రి రేఖా గుప్తా తెలిపారు.

**NSD**

-----------------------------

**MAHA-CABINET DECISION**

ప్రభుత్వ అధినేతగా వరుసగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలుపుతూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధ్యక్షతన ముంబైలో జరిగిన ఈ సమావేశంలో.. పరిపాలన, మౌలిక సదుపాయాలు, డిజిటల్ రంగాలలో ప్రధాన మంత్రి నాయకత్వాన్ని ప్రశంసించారు. 2029 నాటికి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు భారత్ కృషి చేస్తోందని, అలాగే మహారాష్ట్ర కూడా 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రివర్గం పేర్కొంది.

**NSD**

-----------------------------

**REV CJP**

కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు ఢిల్లీలోని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అజింక్య షిండేను వ్యక్తిగత బాండ్‌పై విడుదల చేశారు. జాతీయ రాజధానిలోని జంతర్ మంతర్‌లోకి రహస్యంగా ప్రవేశించడానికి ప్రయత్నించిన CJP నాయకులు దాస్, రంకాలతో పాటు ఇతరులను ఢిల్లీ పోలీసులు నిన్న అదుపులోకి తీసుకుని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చెశారు.

**NSD**

-----------------------------

**GOYAL - TRADE AGREEMENT**

గడిచిన నాలుగేళ్లలో భారత్ 38 అభివృద్ధి చెందిన దేశాలతో ప్రాధాన్యత గల వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో మంత్రి మాట్లాడుతూ.... భారతీయ  వ్యాపారానికి అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలను విస్తరించడంతో పాటు, గ్లోబల్ భాగస్వాములకు కూడా దేశీయ మార్కెట్లను అందుబాటులోకి తీసుక రావడమే లక్ష్యంగా భారత్ ముందడుగు వేస్తోందని మంత్రి  పేర్కొన్నారు. 2014కి ముందు భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు సుమారు 10 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన ఆర్థిక వ్యవస్థలకు మాత్రమే పరిమితమై ఉండేవని, ప్రస్తుతం ఆ పరిధి సుమారు 70 ట్రిలియన్ డాలర్లకు పెరిగిందని గోయల్ స్పష్టం చేశారు. భారత్-అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ... ఇరుదేశాల మధ్య బంధం ఎంతో కీలకమైనదని, రాజకీయ ఆలోచనల్లో మార్పులు వచ్చినప్పటికీ ఇది మరింత బలోపేతం అవుతుందని మంత్రి అన్నారు.

**NSD**

-----------------------------

**MEA- BRIEFING**

సౌదీ అరేబియాలో జరిగిన వరుస దాడులను ఖండిస్తూ... భారత్ ఈరోజు సంఘీభావం ప్రకటించింది. న్యూఢిల్లీలో ఈ మధ్యాహ్నం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ... నిన్న సౌదీ అరేబియాలోని ఆరామ్కో ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. దేశంలోని పౌర మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులన్నింటినీ భారత్ ఖండిస్తోందని అన్నారు. ఇటువంటి దాడులు పూర్తిగా ఆమోదయోగ్యం కాదని, వెంటనే నిలిపివేయాలని ఆయన పేర్కొన్నారు. సౌదీ అరేబియా సార్వభౌమాత్వాన్ని రక్షించుకోవడంలో ఆ దేశ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ సంఘీభావంగా నిలుస్తుందని జైస్వాల్ తెలిపారు.

**NSD**

-----------------------------

**CRICKET**

ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు తెలంగాణ హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న 4వ మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత జట్టు బౌలింగ్ ఎంచుకుంది. కాగా ఈ సిరీస్ లో భారత్ 2-1 ఆధిక్యంలో కొనసాగుతోంది.

**NSD**

-----------------------------

**DAY - IMD WEATHER**

ఈరోజు జమ్మూ కాశ్మీర్, లద్దాక్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఎల్లుండి వరకు హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, విదర్భ, హిమాచల్ ప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.

**NSD**

-----------------------------

**PM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 2026 ఆసియా క్రీడలలో పాల్గొన్న భారత క్రీడాకారులతో రేపు న్యూ  దిల్లీలో సంభాషిస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి వారిని  ఉద్దేశించి ప్రసంగిస్తారు. జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా క్రీడల పతకాల పట్టికలో భారత్ 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో కలిపి మొత్తం 85 పతకాలను సాధించి నాలుగో స్థానంలో నిలిచింది.

**NSD**

-----------------------------

**SANJIO EP-1 14/10/2026**

**CABINET- SOCIAL ASSISTANCE**

The Union Cabinet today gave its approval to continuation of the National Social Assistance Programme for five years from 2026-27 to 2030-31. Briefing media after the Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishanw said that the Cabinet has approved an outlay 53 thousand and 428 crore rupees for the social security net. He said, the amount of assistance under divyangjan pension scheme will now be 375 rupees for the age group of up to 79 yrs and 625 rupees for 80 yrs and above. Mr Vaishanw said that under Pradhan Mantri Samajik Sahayata Yojana, the criteria for benchmark disability will be 40 percent against 80 percent at present for divyangjan. He said, under it , the minimum age criterion for the disability pension will now be since birth. He informed that a total of three crore and20 lakh beneficiaries across all the 36 States and UTs will be benefitted from this approval.

**( Byte- Ashwini Vaishnaw )**

He said, Pension schemes for old aged amd widows and family benefit scheme will continue in its existing form.

**Dipendra / Anand 1642**

**SANJIO EP-1**
**14/10/2026**

**MEA- BRIEFING**

India today expressed solidarity with Saudi Arabia and condemned the string of attacks in the West Asian nation. Briefing media in New Delhi this afternoon, External Affaris Ministry spokesperson Randhir Jaiswal condemned the attack on the Aramco headquarters which took place yesterday, saying India condemns all such attacks on civil infrastructure in the country. He said, such attacks are totally unacceptable and must cease immediately. Mr Jaiswal further stated that India stands in solidarity with the people and government of Saudi Arabia in defence of their sovereignty. He said, India hopes that peace and normalcy returns in the region.

**(S/B RANDHIR JAISWAL)**

Giving an update on the diaspora in Saudi Arabia, Mr Jaiswal said Indian Embassy in Riyadh is in regular touch with Indian community members for their welfare. At the same time, advisories have been issued.

He said there have been disruptions in the flight schedule after the attack on the Riyadh international airport. The spokesperson said Indian carriers have been impacted but flight operations of several Saudi airlines are continuing between India and Saudi Arabia.

**(S/B RANDHIR JAISWAL)**

Replying to a query on India-Iran NSA talks, the spokesperson said NSA Ajit Doval spoke to his Iranian counterpart, Dr Mohsen Rezaei on 12th of October. He informed that they discussed bilateral issues, the regional situation and international developments. He said the safety and security of Indian seafarers and Indian tankers were also raised during the conversation.

On OHCHR's recent remarks on situation in the national capital, Mr Jaiswal said the concerns are unwarranted and unacceptable. He called out OHCHR for their selective approach as they have not reacted in their public positions on protests which are happening or law enforcement actions which are happening in other parts of the world. He cautioned that if they continue on this path, it will lead to loss of faith in multilateralism. He added that it also undermines their credibility as an organisation.

**(S/B RANDHIR JAISWAL)**

**<><>Suparna/Anand/1757**

**SANJIO EP-1 14/10/2026**

**CABINET- SOCIAL ASSISTANCE**

The Union Cabinet today gave its approval to continuation of the National Social Assistance Programme for five years from 2026-27 to 2030-31. Briefing media after the Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishanw said that the Cabinet has approved an outlay 53 thousand and 428 crore rupees for the social security net. He said, the amount of assistance under divyangjan pension scheme will now be 375 rupees for the age group of up to 79 yrs and 625 rupees for 80 yrs and above. Mr Vaishanw said that under Pradhan Mantri Samajik Sahayata Yojana, the criteria for benchmark disability will be 40 percent against 80 percent at present for divyangjan. He said, under it , the minimum age criterion for the disability pension will now be since birth. He informed that a total of three crore and20 lakh beneficiaries across all the 36 States and UTs will be benefitted from this approval.

**( Byte- Ashwini Vaishnaw )**

He said, Pension schemes for old aged amd widows and family

benefit scheme will continue in its existing form.

**<><> Dipendra / Anand 1642**

**SANJIO EP-I 14/10/2026**

**CABINET - RAILWAY BONUS**

The Union Cabinet has approved payment of Productivity Linked Bonus - PLB of 78 days to over 11 lakh and 40 thousand Railway employees in recognition of their excellent performance. The Cabinet has approved over two thousand and 9 crore rupees for the payment of bonus. Briefing media after the Union Cabinet meeting chaired by Prime Minister Narendra Modi in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that Payment of PLB to eligible railway employees is made each year before the festivals. He said, this year also, PLB amount equivalent to 78 days' wages is being paid to non-gazetted Railway employees. The payment of PLB acts as an incentive to motivate the railway employees for working towards improvement in the performance of the Railways.

**(Byte- Ashwini Vaishnaw)**

The maximum amount payable per eligible railway employee is 17 thousand and 951 rupees for 78 days. Mr Vaishnaw also informed that massive recruitment is currently going on in Railways. He said, recruitment is being conducted for around one lakh and 65 thousand posts.

**<><> Dipendra/ PH /Anand 1630**

**BISHAL DP-I 14.10.2026**

**DAY - IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Jammu and Kashmir, Ladakh, Tamil Nadu, Puducherry and Karaikal for the day. The Met Department also predicted thunderstorms accompanied with hailstorm over Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Punjab and West Rajasthan till friday. IMD said that thunderstorms accompanied by lightning conditions over Andhra Pradesh, Odisha, Rajasthan and Vidarbha, Himachal Pradesh, Kerala, South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal during the next two days. The weather agency also predicted hot and humid weather conditions over Coastal Karnataka, Konkan and Goa today.

**<><>NITIKA/AKSHIT/1230HRS**

**BISHAL DP-I 14.10.2026**

**DELHI GOVT - RESOLUTION**

The Delhi Government has passed a resolution congratulating Prime Minister Narendra Modi on completing 25 years in public office. Addressing a press conference in New Delhi, Chief Minister Rekha Gupta said that Prime Minister Modi has worked tirelessly and ceaselessly to improve the standard of living of the country's citizens, foster progress, and drive the development of states. Ms Gupta also said that he has always prioritized Delhi and consistently extended his support to the city.

**(BYTE- REKHA GUPTA)**

Ms Gupta said that after coming to power in February last year, the Delhi Government adopted all major initiatives launched by the Central government under the leadership of Prime Minister Narendra Modi. She said that the Delhi Government adopted the Ayushman Bharat Yojana on the first day after coming to power in February lat year. She said that while the Centre provides health cover of five lakh rupees under the scheme, the Delhi Government has added another five lakh rupees. She informed that around 425 Ayushman Aarogya Mandirs have been established in Delhi, with a target of setting up approximately eleven hundred such centres. The Chief Minister also highlighted the Pradhan Mantri Awas Yojana saying that the Delhi Government is working towards ensuring housing for every resident of the national capital.

**(BYTE- REKHA GUPTA)**

Delhi Chief Minister Rekha Gupta has criticised the INDIA bloc's protest against the Special Intensive Revision (SIR) of electoral rolls, alleging that opposition parties are misleading the public for political gains.

<><>AKSHIT/1227

**BISHAL EP-I 14.10.2026**

**REV PM- SHEKHAWAT - CONFERENCE**

**Prime Minister Narendra Modi today said that country's civilizational journey has been shaped by centuries of cultural exchanges and the sharing of knowledege. In a meesage, during inaugural session of International conference on Bharat's cultural connections across the globe, Mr Modi said that centres of learning such as Nalanda strengthened the exchange of knowledge between India and other parts of Asia. He noted that**

**monks, scholars, traders and travellers carried Indian ideas across the world through land and maritime routes. Prime Minister's meesage was read out by Culture Secretary Vivek Aggarwal.**

Meanwhile, Union Minister for Culture and Tourism Gajendra Singh Shekhawat has emphasised that the influence of a civilisation cannot be measured merely by its territorial boundaries. He said that the exchange of ideas, knowledge and art has helped civilisations transcend geographical boundaries. Mr. Shekhawat said the conference was not merely an exercise in understanding history, but also an opportunity to explore how the wisdom of the past can shape the future.

(**Byte - Gajendra Singh Shekhawat)**

The three days conference will be held till 16th of this month at Vigyan Bhawan in New Delhi.

<><>AKSHIT/1400

**BISHAL DP-I 14.10.2026**

**GOYAL - TRADE AGREEMENT**

Commerce Minister Piyush Goyal has said that India has signed preferential trade agreements with 38 developed nations over the past four years. Speaking at the Bloomberg New Economy Forum in New Delhi today, Mr Goyal said, India is aiming to expand market access for Indian businesses while opening the country's markets to global partners. He noted that India's trade agreements covered economies with a combined GDP of around 10 trillion dollar before 2014, which has now risen to approximately 70 trillion dollars. Mr Goyal added that India is negotiating trade agreements with Canada, Mexico, Mercosur, Eurasia and several other countries. Mr Goyal stressed that India is looking for a trusted partnerships.

**(Byte - Piyush Goyal)**

**<><>DIPENDRA/1127**

**SANJIO::RZ EP-I 14.10.2026**

**MAHA-CABINET DECISION (Website)**

The Maharashtra Cabinet, chaired by Chief Minister Devendra Fadnavis in Mumbai today, approved three resolutions, including one congratulating Prime Minister Narendra Modi on completing 25 consecutive years as head of government.

The Cabinet praised PM Modi's leadership in governance, infrastructure development, social empowerment, national security and digital transformation. It noted that India aims to become a five-trillion-dollar economy by 2029, while Maharashtra has set a target of achieving a one-trillion-dollar economy. It also acknowledged the Centre's support for Maharashtra's development, noting that infrastructure projects worth around 12 lakh crore rupees are underway in the state. The resolution further highlighted initiatives for farmers, tribal communities and rural development, including irrigation projects that had created 4.49 lakh hectares of irrigation capacity in Maharashtra by July 2026. It also commended the expansion of digital payments, direct benefit transfers and welfare schemes.

The Cabinet also approved changes to the policy governing the allotment of small, narrow and landlocked government plots unsuitable for independent construction. The permissible area allotted to adjoining landholders will be increased from 10 per cent to 25 per cent of their combined landholding, subject to prescribed conditions. Plots on which construction is not permitted must remain open spaces. In another decision, the Cabinet approved permanent construction on 3.81 hectares of government land at Girda in Buldhana district for the development of a pilgrimage centre by Shri Sant Gajanan Maharaj Sansthan, Shegaon. The proposed facilities include a memorial centre, accommodation, an auditorium, a hospital and an eco-tourism centre. The remaining 15.25 hectares must continue to be used for tree plantation.

**<><><> C PRARTHANA, SWEETY JAIN/ MUMBAI/ MAIL/ 1545**